





# కరపత్రం

SINCE 2014

శనివారం జనవరి 31, 2026 | సంపుటి : 2 | సంచిక : 115 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

## జనసంద్రమైన మేడారం

### భారీగా తరలివచ్చిన భక్తులు
### క్యూలైన్లలో గంటలతరబడి నిరీక్షణ

**ములుగు,జనవరి 30 :**
మేడారం మహా జాతరలో సమ్మక్క, సారలమ్మలు గద్దెలనెక్కారు. ఈ నేపథ్యంలో ఆ వన దేవతలను దర్శించుకునేందుకు భక్తులు శుక్రవారం పోటెత్తారు. దీంతో భక్తులను కంట్రోలు చేయడం ఒకానొక దశలో తీవ్రంగా పరిణమించింది. ఇప్పటికే పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఈ జాతరకు హాజరై.. వన దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈనె 28న ప్రారంభమైన ఈ జాతర.. 31న ముగియనుంది. ఇంకో వైపు జాతరలో జరుగుతున్న పలు ప్రాంతాల్లో గురువారం రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో భక్తులు తీవ్ర అసహనానికి లోనయ్యారు. అదే సమయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కూడా అక్కడే ఉన్నారు. ఆయన కారు అద్దాలతో పాటు స్థానిక షాపులను భక్తులు ధ్వంసం చేశారు. అలాగే భక్తుల రద్దీని నియంత్రించడంలో పోలీసులు నిర్లక్ష్యం వహించారని.. వారంతా వీవీఐపీలు, పోలీస్ కుటుంబాల సేవల్లో అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారంటూ విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో జాతరకు వచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ÷ళిదారం ఉత్సవాల్లో భాగంగా బుధవారం.. సారలమ్మ, గురువారం.. సమ్మక్కలు గద్దెపైకి చేరుకున్నారు. దీంతో మేడారం జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతమై నట్లయింది. గురువారం అర్ధరాత్రి నుంచి వనదేవతలకు భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. గురువారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, జువెల్ ఓరమ్ మేడారం విచ్చేసి.. గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ జాతరకు వీఐపీలు, వీవీఐపీలు భారీగా తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సారథ్యంలో 25 మంది ఐపీఎస్‌లు అక్కడి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరుపుకునే ఈ జాతరకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది మేడారం తరలివస్తున్నారు.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ విచారణ



**హైదరాబాద్:**
ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ ప్రారంభించారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై విచారణ చేపట్టారు. కౌశిక్ రెడ్డి, ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఇతరులు వేసిన అనర్హత పిటిషన్లపై విచారణ కొనసాగుతోంది. పిటిషనర్ల వాదనలు విని సాక్ష్యాలను స్పీకర్ నమోదు చేయనున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈ విచారణను స్పీకర్ చేపట్టారు. పెండింగ్‌లో ఉన్న 3 అనర్హత పిటిషన్లపై గతంలోనే సుప్రీంకోర్టు వివరణ కోరింది. విచారణ జరిపి రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని స్పీకర్‌ను ఆదేశించింది.

2 లో




## తెలంగాణలో ముగిసిన మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల గడువు

**హైదరాబాద్:**
తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థులు తమ నామినేషన్లను రిటర్నింగ్ అధికారుల వద్ద సమర్పించారు. సాయంత్రం ఐదు గంటల వరకు కార్యాలయంలో ఉన్న అభ్యర్థుల నామినేషన్లను అధికారులు స్వీకరించారు.



## హార్వర్డ్ వర్సిటీలో సిఎం రేవంత్ శిక్షణ

### వారం రోజుల సర్టిఫికెట్ కోర్సు పూర్తి

**హైదరాబాద్,జనవరి 30 :**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలో ప్రతిష్టాత్మక హార్వర్డ్ యూనివర్సిటీలోని కెన్నెడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌లోఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. లీడర్ షిప్ అనే కోర్సును పూర్తిచేసి సంబంధిత ధ్రువీకరణ పత్రాన్ని పొందారు. జనవరి 25న ఈ కోర్సు ప్రారంభమవగా జనవరి 30 వరకు అంటే వారం రోజుల పాటు నిర్వహించారు. ఈ కోర్సులో సీఎం రేవంత్‌తో పాటు 62 మంది కోహోర్ట్ విద్యార్థులు కూడా పాల్గొన్నారు. దాదాపు 20కి పైగా దేశాల నుంచి ప్రతినిధులు ఇందులో భాగస్వాములయ్యారు. అమెరికాలోని కేంబ్రిడ్జ్‌లో మైనస్ 24 డిగ్రీల తీవ్ర చలిలోనూ రేవంత్ రెడ్డి ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తరగతులకు హాజరయ్యారు. కేస్ స్టడీలు, గ్రూప్ డిస్కషన్లు, కన్సల్టేటివ్ వర్క్‌లతో కూడిన ఇంటెన్సివ్ ప్రోగ్రామ్‌లో భాగంగా అధికారం, నాయకత్వం, సంఘర్షణలు, అనిశ్చితి వంటి అంశాలపై శిక్షణ పొందారు. ప్రోగ్రామ్ ముగిసిన సందర్భంగా హార్వర్డ్ అధ్యాపకులు రేవంత్ రెడ్డితో పాటు మిగిలిన 62 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అయితే భారతదేశ చరిత్రలో అధికారంలో ఉండగానే హార్వర్డ్ నుంచి ఈ రకమైన సర్టిఫికెట్ పొందిన తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి రికార్డ్ సృష్టించారు.

## తెలంగాణ ప్రాజెక్టులకు పాతర

- » చంద్రబాబుతో దోస్తీతో ఎపికి లైన్ క్లీయర్
- » నల్లమల సాగర్ ప్రాజెక్ట్ కోసం నాటకాలుడుతన్న రేవంత్
- » ఇరిగేషన్ మీటింగ్ బాయ్‌కాట్ చేయడం ఒక్కటే మేలు
- » రేవంత్‌ను ప్రజాక్షేత్రంలో ఎండగడతామన్న హరీష్ రావు



**హైదరాబాద్,జనవరి 30 :**
ఏపీ సీఎం చంద్రబాబుతో సీఎం రేవంత్‌రెడ్డి దోస్తీ కట్టి తెలంగాణకు అన్యాయం చేస్తున్నడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. చంద్రబాబుతో దోస్తీ కోసం రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న రేవంత్‌రెడ్డిని తెలంగాణ సమాజం క్షమించదని అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి హరీష్‌రావు మాట్లాడారు. కేసీఆర్ హయాంలో కేంద్రానికి 10 డీపీఆర్‌లు పంపి ఏడు ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ఒక్క అనుమతి కూడా తేలేదని ఎద్దేవా చేశారు. 'ఢిల్లీ మీటింగ్‌కు వెళ్లేందుకు ఆదిత్యనాథ్ మినహా తెలంగాణ సోయి కలిగిన ఒక్క ఇంజినీర్ దొరకలేదా..?' అని హరీష్‌రావు ప్రశ్నించారు. మన తెలంగాణ నీళ్లను ఏపీకి తీసుకువెళ్లే కుట్ర ఇది.

మిగతాద్ది 2 లో

## తెలంగాణలో ముగిసిన మున్సిపల్ నామినేషన్ల ఘట్టం

- » భారీగా నామినేషన్లు వేసిన అభ్యర్థులు
- » సాయంత్రం క్యూలో ఉన్న వారికి అనుమతి
- » గజ్వేల్‌లో భారీ ర్యాలీ నిర్వహించిన ఎంపి రఘునందన్



**హైదరాబాద్,జనవరి30 :**
తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది. ఆఖరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నామినేషన్‌ల దాఖలుకు గడువు మగియగా.. అప్పటికే క్యూలైన్‌లలో ఉన్నవారు నామినేషన్‌లు వేసేందుకు అనుమతించారు. శనివారం అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్‌ల ఉపసంహరణకు ఫిబ్రవరి 3 వరకు గడువు విధించారు. కాగా ఫిబ్రవరి 11న రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరగనుంది. మొత్తం 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 13న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. మున్సిపల్ ఎన్నికల ఫిర్యాదులకు రాష్ట్ర ఎన్నికల సంఘం 'టీఈ పోల్' మొబైల్ యాప్ ఏర్పాటు చేసింది.

02

## ఆర్థికమంత్రిగా నిర్మలమ్మ రికార్డు

- వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ సమర్పణ
- అత్యధికసార్లు ప్రవేశ పెట్టిన మహిళా మంత్రిగా ఘనత



2లో..

**న్యూఢిల్లీ,జనవరి 30**
నిర్మలా సీతారామన్ ఆర్థికమంత్రిగా చరిత్ర సృష్టించేందుకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 1న ఆమె పార్లమెంటులో బడ్జెడెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ వరుసగా ప్రవేశపెట్టనున్న 9వ బడ్జెట్ ఇది. పార్లమెంటులో 9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన రికార్డు మాజీ మంత్రి పి.చిదంబరం సొంతం. 1996లో అప్పటి ప్రధాని హెచ్‌డీ దేవగౌడ సారథ్యంలో మంత్రి చిదంబరం తొలిసారిగా బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఆ తరువాత 1997లో రెండోసారి, 2004-08 మధ్య కాలంలో వరుసగా ఐదు సార్లు, 2013, 2014ల్లో మరో రెండు సార్లు ఆయన బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇక లోక్‌సభలో అత్యంత సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేసిన మంత్రిగా నిర్మలా సీతారామన్ ఇప్పటికే అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. భారత్‌కు సంబంధించిన తొలి బడ్జెట్‌ను 1860లో అప్పటి ఆర్థిక మంత్రి జేమ్స్ విల్సన్ ప్రవేశపెట్టారు.

## దేశ చరిత్రలో నిర్మలా సీతారామన్ ఓ చరిత్ర

- వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్‌తో ఆమె రికార్డు
- బిజెపి కార్యక్రమంలో ఎంపి పాకా సత్యనారాయాణ



02

**విజయవాడ,జనవరి 30 :**
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం దేశ చరిత్రలో రికార్డు కానుందని బీజేపీ రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ వ్యాఖ్యానించారు. ఆమె అనుభవాన్ని, ఒకే ప్రభుత్వం పట్ల ప్రజలకున్న నమ్మకాన్ని తెలియజేస్తోందని పేర్కొన్నారు.

## ఉద్దేశపూర్వకంగా అనలేదు...

### పోలీసులకు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి క్షమాపణలు



02

**హైదరాబాద్:**
కరీంనగర్ జిల్లా వీణవంకలో సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా పోలీసులపై భారత రాష్ట్రసమితి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఈ నేపథ్యంలో పోలీసులకు క్షమాపణలు చెబుతున్నట్లు కౌశిక్ రెడ్డి తెలిపారు. తాను ఉద్దేశపూర్వకంగా వ్యాఖ్యలు చేయలేదని, పోలీసుల మనోభావాలు దెబ్బతింటే క్షమించాలన్నారు. సీఎం ప్రోద్బలంతో తనపై, తన కుటుంబంపై రాజకీయ కక్ష సాధిస్తున్నారని చెప్పారు. పోలీసులు, అధికారులంటే తనకు ఎంతో గౌరవమన్నారు.

## కేసీఆర్‌కు మరో నోటీసు ఇవ్వాలని సిట్ నిర్ణయం

**హైదరాబాద్:**
సంచలనం సృష్టించిన ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. విచారణకు హాజరు కావాలని మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ 160 సీఆర్పీసీ కింద మరోసారి నోటీస్ ఇవ్వాలని సిట్ నిర్ణయించింది. ఎల్లుండి మధ్యాహ్నం 3గంటలకు నందినగర్‌లోని నివాసంలో విచారణ చేయనున్నట్టు సమాచారం.

2 లో



# తెలంగాణ ప్రాజెక్టులకు పాతర

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ సోయి ఉన్న ఒక్క ఇంజినీర్ దొరకలేదా..? దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు చేస్తున్నారు. పోనుపోను అంటూనే మీటింగ్‌లకు అటెండ్ కావడం ఏమిటి..? తెలంగాణ నీటి హక్కులను గంపగుత్తగా ఏపీకి అప్పజెప్పడమే మీ చర్చల లక్ష్యమా..?' అని ప్రశ్నించారు. సమైక్య పాలనలో మనకు నీటి వాటాల్లో తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ.. నేడు మరో చారిత్రక ద్రోహం చేస్తున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఇవాల్టి ఇరిగేషన్ మీటింగ్ ద్వారా రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు తెలంగాణకు మరణశాసనం రాయబోతున్నదని చెప్పారు. పోలవరం నల్లమలసాగర్ విషయంలో రేవంత్ ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం ఏపీకి సహకరిస్తున్నది. ఆ కుట్రల తీరును ఒకసారి గమనించండి. పోను పోను అనుకుంటూనే ÷శివంత్ రెడ్డి నాడు ఢిల్లీ మీటింగ్‌కు వెళ్ళాడు. ఎజెండాలో లేదంటూనే బనకచర్లపై చర్చ జరిపాడు. పెట్టబోను అంటూనే సంతకంపెట్టి తెలంగాణ నదీ జలాల హక్కులను కాలరాశాడు. వేయను అంటూనే కమిటీవేసి ఏపీ జలదోపిడీకి రెడ్ కార్పెట్ వేశాడు. టెండర్ చివరి తేదీ అయిపోయాక సుప్రీంకోర్టుకు వెళ్ళి నల్లమలసాగర్ ప్రాజెక్టుకు పరోక్షంగా అంగీకారం తెలిపాడు. పసలేని రిట్ వేసి పరిపూర్ణంగా నల్లమలసాగర్‌కు మద్దతు ప్రకటించాడు' అని రేవంత్ కుట్రలను వెల్లడించాడు.

చంద్రబాబుకు రేవంత్ గురుదక్షిణ చెల్లిస్తున్నడు. ఏపీ ఒత్తిడితో ఇవాళ జరుగుతున్న ఢిల్లీ మీటింగ్‌లో ఇంజినీర్లు పాల్గొంటున్నారు. ఇది పేరుకు జలవివాదాల మీటింగ్ కానీ, మన 200 టీఎంసీల నీటిని గంపగుత్తగా తరలించుకుపోయే నల్లమలసాగర్ అనే ప్రాజెక్టుకు సంబంధించిన కుట్ర. ఇలాగే గతంలో కేంద్ర జలశక్తి శాఖ నిర్వహించిన సమావేశంలో ఏపీ ఈ ప్రాజెక్టునే ఏకైక ఎజెండాగా ముందుపెట్టింది. ఇప్పుడు కూడా ఏపీ పాలకులు నల్లమలసాగర్ లింకు ప్రాజెక్టునే తెరమీదకు తెచ్చి చర్చ చేస్తున్నరు' అని హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్ హయాంలో గోదావరిలో 400 టీఎంసీలకు కేంద్రం నుంచి అనుమతులు తెచ్చారు. గోదావరి మీద 10 డీపీఆర్‌లు పంపి.. 7 ప్రాజెక్టులకు అనుమతులు సాధించారు. రెండేళ్లలో ఒక్క డీపీఆర్ పంపింది లేదు. ఒక్క అనుమతి తెచ్చింది లేదు. వార్ధా, కాళేశ్వరం మూడు టీఎంసీలకు సగం అనుమతులు వస్తే, పూర్తి చేయకుండా డీపీఆర్‌లు వాపస్ చేసింది. రేవంత్‌రెడ్డి పాలనలో డీపీఆర్‌లు వాపస్ వచ్చిన పరిస్థితి. నువ్వు మన డీపీఆర్‌లు వాపస్ తెచ్చుకుంటవు, నల్లమలసాగర్‌కు జెండా ఊపుతవు. అలాంటి చంద్రబాబుతో దోస్తీ కట్టి, తెలంగాణకు తీరని అన్యాయం చేసేందుకు సిద్ధమైన రేవంత్ రెడ్డీ నిన్ను తెలంగాణ సమాజం క్షమించదు' అని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నీటిని ఒడిసిపట్టింద్రని, ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి విడిచిపెట్టిండని హరీశ్‌రావు మండిపడ్డారు. ఏపీ పాలకులతో కలిసి తెలంగాణకు జలద్రోహం చేస్తున్నడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి దుర్మార్గాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని హెచ్చరించారు. కేసీఆర్ పాలన గురించి ఎకనామిక్ సర్వే రిపోర్టే స్పష్టం చేసింది. తెలంగాణ అద్భుతమైన ప్రగతి సాధించింది. రెండు కోట్ల 20 లక్షల ఎకరాలు మాగాణిగా మారింది. కాళేశ్వరం, మిషన్ కాకతీయ ద్వారా అద్భుతమైన ఆయకట్టు వచ్చింది. కాళేశ్వరం ద్వారా 17 లక్షల 823 ఎకరాల స్థిరీకరణ, మిషన్ కాకతీయ ద్వారా పదిహేను లక్షల ఎకరాల ఆయకట్టు సాధ్యమైంది. 32 లక్షల ఎకరాల ఆయకట్టు బీఆర్ఎస్ సాధించింది' అని మాజీ మంత్రి చెప్పారు. 'బీజేపీ నేతలు బండి సంజయ్, కిషన్ రెడ్డి ఇప్పటికైనా నోరు పారేసుకోవడం మానుకుంటే మంచిది. కేంద్రంలోని మీ ప్రభుత్వమే తెలంగాణ ప్రగతిపథాన్ని వివరించింది. కళ్లు తెరవండి అనవసరంగా బీఆర్ఎస్ మీద నోళ్లు పారేసుకోకండి' అని హరీశ్‌రావు బీజేపీ నేతలకు హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఢిల్లీ మీటింగ్‌ను బాయ్‌కాట్ చేయాలని డిమాండ్ చేశారు. పాలకులకు ఢిల్లీకి, దావోస్‌కు తిరగడమే తప్ప పాలన మీద దృష్టి లేదని విమర్శించారు. బీఆర్ఎస్ సేద్యంపై దృష్టిసారిస్తే, రేవంత్ చోద్యం చూస్తున్నడని ఆరోపించారు.

# ఆర్థికమంత్రిగా నిర్మలమ్మ రికార్డు

మొదటి పేజీ తరువాయి

భారత మండలి సభ్యుడిగా ఆయన ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. 1857 సిపాయి తిరుగుబాటు అనంతరం, భారత ఆర్థిక వ్యవస్థలో సంస్కరణల పేరిట వలసపాలకులు ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. ఇక స్వాతంత్ర్యానంతరం, 1947 నవంబర్ 26న భారత దేశ ఆర్థిక మంత్రి ఆర్కే షణ్ముఖం చెట్టి తొలి బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అత్యధిక సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రికార్డును మాజీ ప్రధాని మోరార్జీ దేశాయ్ సొంతం చేసుకున్నారు. మొత్తం 10 బడ్జెట్‌లను ఆయన పార్లమెంటు ముందుకు తెచ్చారు. 1959-64 మధ్యకాలంలో ఆర్థిక మంత్రిగా ఆరు సార్లు, ఆ తరువాత 1967-1969 మధ్య మరో నాలుగు సార్లు ప్రవేశపెట్టారు. ఇక ప్రణబ్ ముఖర్జీ కూడా వివిధ సందర్భాల్లో మొత్తం 8 బడ్జెట్‌లను ప్రవేశపెట్టారు. 1982-84 మధ్యకాలంలో వరుసగా మూడు సార్లు, ఆ తరువాత 2009-12 మధ్య వరుసగా ఐదు సార్లు బడ్జెట్‌ను తీసుకొచ్చారు. ఇక మాజీ ప్రధాని మన్మోహన్
సింగ్ వరుసగా ఐదు సార్లు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇప్పుడు తొమ్మిదోసారి నిర్మలమ్మ బడ్జెట్‌తో ముందుకు రానున్నరు. ఈ మూడేళ్లు ఆమె ఆర్థికమంత్రిగా కొనసాగితే రికార్డు సృష్టించడం ఖాయం.

# తెలంగాణలో ముగిసిన మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల గడువు

మొదటి పేజీ తరువాయి

రేపు నామినేషన్ల పరిశీలన జరగనుంది. ఈ సందర్భంగా నామినేషన్ రిజెక్ట్ అయిన అభ్యర్థులకు రాష్ట్ర ఎన్నికల సంఘం (SEC) అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించింది. ఫిబ్రవరి 1న రిజెక్ట్ పై అప్పీల్ చేసుకున్న అభ్యర్థుల కేసులను ఫిబ్రవరి 2న అధికారులు పరిశీలించనున్నారు.

ఫిబ్రవరి 3వ తేదీ నాటికి ఉపసంహరణ ప్రక్రియ పూర్తవుతుంది. అదే రోజున తుది అభ్యర్థుల జాబితాను రిటర్నింగ్ అధికారులు ప్రకటించనున్నారు. దీంతో ఎన్నికల పోరాటంలో నిలిచే అభ్యర్థుల తుది జాబితా స్పష్టతకు వస్తుంది. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. అదే రోజున ఓట్ల లెక్కింపు కూడా చేపట్టనున్నారు. ఈ ఎన్నికల ఫలితాలతో మున్సిపల్ రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# దేశ చరిత్రలో నిర్మలా సీతరామన్ ఓ చరిత్ర

మొదటి పేజీ తరువాయి

ఈ బడ్జెట్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ప్రజల ఆశలకు అనుగుణంగా ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారని చెప్పుకొచ్చారు. విజయవాడలో బీజేపీ వారధి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పాకా సత్యనారాయణ హాజరై మాట్లాడారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం బీజేపీ ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని వెల్లడించారు. ప్రజల సమస్యలను వివిధ ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లి, వాటికి త్వరితగతిన పరిష్కరించేలా ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. ప్రతి శుక్రవారం ఒక ప్రజా ప్రతినిధి ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఈ సమావేశం జరుగుతుందని చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానంగా నాలుగు ప్రాంతాల్లో ఈ 'వారధి' కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలపారు. ప్రజలు తమకు ఉన్న ఇబ్బందులను, సమస్యలను ఈ వేదిక ద్వారా తెలియజేసి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం, ప్రజల మధ్య ఒక 'వారధి'లా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పాకా సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ బడ్జెట్‌తో దేశ వృద్ధి రేటు గణనీయంగా పెరుగుతుందని వెల్లడించారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతుందని అంచనా వేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్ రంగంలో భారత్ ప్రపంచంలోనే రెండో స్థానానికి చేరుకునే అవకాశం ఉందని వివరించారు. 2014లో 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ, నేడు నాల్గో స్థానానికి చేరుకోవడం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పదేళ్ల అద్భుత పరిపాలనకు నిదర్శనమని ఉద్ఘాటించారు. 2014లో రూ. 14.30 లక్షల కోట్లుగా ఉన్న బ్జడెట్, నేడు రూ. 50.40 లక్షల కోట్లకు చేరుకుందని చెప్పుకొచ్చారు. కోవిడ్ మహమ్మారిని ఎదుర్కోవడమే కాకుండా, ప్రపంచ యుద్ధాల ప్రభావం భారత్‌పై పడకుండా ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించిందని తెలిపారు. రష్యా నుంచి చమురు దిగుమతులు, యూరోపియన్ యూనియన్‌తో కుదుర్చుకున్న ఒప్పందాలు భారతదేశ పరపతిని పెంచాయని తెలిపారు. భారత్ ఎదిగితే ప్రపంచం ఎదుగుతుందని యూరోపియన్ యూనియన్ అధ్యక్షులు చెప్పడం విశేషమని పేర్కొన్నారు. ఏపీ ప్రయోజనాల దృష్ట్యా ఈ బడ్జెట్‌లో కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయని తెలిపారు. పోలవరం నిర్మాణ బాధ్యతను కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా తీసుకోవడంతో పనులు వేగవంతం కానున్నాయని చెప్పుకొచ్చారు. జగన్ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని నాశనం చేశారని ధ్వజమెత్తారు. అమరావతిని చట్టబద్ధమైన ఏకైక రాజధానిగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక ప్యాకేజీలు, నాబార్డ్ వంటి సంస్థల నుంచి ఆర్థిక సహాయం అందనుందని వెల్లడించారు. ప్రపంచ ఆక్వా ఎగుమతుల్లో భారత్ వాటా 76 శాతం కాగా, అందులో 60శాతం కేవలం
ఆంధ్రప్రదేశ్ నుంచే జరుగుతోందని వివరించారు. ఈ రంగానికి బ్జడెట్‌లో తగిన ప్రాధాన్యత లభించిందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , మంత్రి నారా లోకేశ్ ప్రయత్నాల వల్ల ప్రపంచ వాణిజ్య సంస్థలకు ఆంధప్రదేశ్‌పై నమ్మకం పెరిగి, భారీగా పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. మొత్తంగా, ఈ బడ్జెట్ అటు దేశ భద్రతకు, ఇటు వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు.

# ఉద్దేశపూర్వకంగా అనలేదు...

## పోలీసులకు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి క్షమాపణలు

మొదటి పేజీ తరువాయి

సమ్మక్క జాతరకు వెళ్తుండగా అడ్డుకుని తీవ్ర ఒత్తిడి చేశారని.. ఆ సమయంలో నోరు జారానని, ఉద్దేశపూర్వక మాటలు కావని పేర్కొన్నారు.

### ఏం జరిగిందంటే?

కరీంనగర్ జిల్లా వీణవంకలో సమ్మక్క-సారలమ్మ జాతరలో దళిత సర్పంచి సరోజను కొబ్బరికాయ కొట్టనివ్వడం లేదని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తన కుటుంబసభ్యులతో కలిసి గురువారం రాత్రి నిరసన తెలిపారు. సమ్మక్క గద్దెకు చేరిన తరువాత మొదటి కొబ్బరికాయ తామే కొడతామని ఆయన భీష్మించారు. దళిత మహిళా సర్పంచిని అవమానించిన ఘటనపై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు. ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని, భక్తులకు ఇబ్బంది కలుగుతుందని పోలీసులు సర్దిచెప్పినా వినలేదు. దీంతో కౌశిక్‌రెడ్డితోపాటు ఆయన సతీమణిని బలవంతంగా బయటకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులను గద్దెల వద్దకు రానివ్వకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని, కరీంనగర్ సీపీ గౌష్ ఆలం మెడలు పట్టి వెళ్లగొడుతున్నారని ఆరోపించారు. రానున్న రోజుల్లో తమ ప్రభుత్వం రాగానే ఇలాంటి వారి అంతుచూస్తామని హెచ్చరించారు. అనంతరం పోలీసులు ఆయనను సైదాపూర్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. అంతకుముందు కూడా హుజూరాబాద్ నుంచి వీణవంకకు బయలుదేరిన కౌశిక్‌రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. జాతర నిర్వహణపై హైకోర్టు తీర్పు నేపథ్యంలో పరిమిత వాహనాలనే అనుమతిస్తామని చెప్పడంతో ఆయన వాగ్వాదానికి దిగారు. అనంతరం భార్య, కుమార్తెతో కలిసి వరంగల్-కరీంనగర్ రహదారిపై బైఠాయించారు. తన స్వగ్రామానికి వెళ్లడాన్ని ఎలా అడ్డుకుంటారని ప్రశ్నించారు. పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో పోలీసులు నాలుగు వాహనాలకు అనుమతివ్వగా.. కౌశిక్‌రెడ్డి వీణవంకకు తరలివెళ్లారు. విద్వేషాలు ప్రేరేపించే విధంగా వ్యాఖ్యలు, అనుమతులు లేకుండా ఆందోళన చేయడంపై పలు సెక్షన్ల కింద కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు సీఐ టి.కరుణాకర్ తెలిపారు.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎస్ఐ 5 లక్షలు తీసుకుంటుండగా పట్టివేత

లంచం తీసుకుంటున్న ఘటనలు ఇటీవల చాలా పెరిగిపోయాయి. కిందిస్థాయి ఉద్యోగి నుంచి పైస్థాయి వరకు ప్రభుత్వ ఉద్యోగులు లంచం కేసుల్లో పట్టుబడుతున్నారు. లంచం తీసుకోవడం ద్వారా అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారు. చిన్న ఉద్యోగి దగ్గర కూడా కోట్లలో అక్రమాస్తులు బయట పడుతున్నాయి. ఇలాంటి ఘటనలు దేశవ్యాప్తంగా వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా బెంగళూరులో లంచం తీసుకుంటూ ఓ ఎస్సై అడ్డంగా దొరికాడు. వివరాల్లోకి వెళితే.. ఓ ఫ్రాడ్ కేసులో బిల్డర్ నుంచి రూ.4లక్షలు లంచం తీసుకుంటుండగా గురువారం బెంగళూరుకు చెందిన సబ్ ఇన్ స్పెక్టర్ ను కర్ణాటక లోకాయక్త పోలీసులు అరెస్ట్ చేశారు. సిటీలో కేపీ అగ్రహారం పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న సబ్ ఇన్ స్పెక్టర్ గోవిందరాజులు స్థానిక బిల్డర్ మహ్మద్ అక్బర్ నుంచి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఫ్రాడ్ కేసులో అరెస్ట్ అయిన బిల్డర్ కు బెయిల్ ఇప్పిస్తానని అందుకు రూ. 5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు లోకాయుక్త అధికారులు వెల్లడించారు. మొదట బిల్డర్? నుంచి రూ.లక్ష అడ్వాన్స్ గా తీసుకున్న ఆ ఇన్ స్పెక్టర్. రెండో విడత బిల్డర్? నుంచి రూ. అడ్వాన్స్?గా 4 లక్షలు నగదు తీసుకుంటుండగా పక్కా ప్రణాళికతో గోవిందరాజును పట్టుకున్నారు. రూ.4లక్షల విలువైన కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# తెలంగాణలో ఏమీ సాధించుకోలేక పోయాం

**- సమ్మక్క జాతరలో కవిత ఆవేదన**

తెలంగాణ ఏర్పడిన తర్వాత 12 ఏండ్లలో ఏమీ సాధించుకోలేక పోయామని మాజీ ఎమ్మెల్సీ,తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో వేటిని కూడా సంపూర్ణంగా సాధించుకోలేక పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం కూడా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మేడారంలో సమ్మక్క, సారలమ్మను ఆమె దర్శించుకున్నారు. అంతకు ముందు గట్టమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిలువెత్తు బంగారాన్ని అందించి మొక్కులు తీర్చుకున్నా రు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. అమ్మవార్లు వారి జాతి కోసం చేసిన పోరాటం చరిత్రాత్మకమని చెప్పారు. ఇవాళ తెలంగాణ జాతి కోసం అందరం నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. మన హక్కులను సాధించుకునేందుకు సమ్మక్క, సారలమ్మ స్ఫూర్తితో పోరాడాల్సిన అవసరం ఉందని చెప్పారు. తల్లుల దయతో తెలంగాణ బాగుండాలని కోరుకుంటున్నట్టు ఆమె తెలిపారు.

# ఏప్రిల్ 19న మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష

తెలంగాణ మోడల్ స్కూళ్లలో ప్రవేశాలకొరకు ఇప్పటికే అడ్మిషన్ టెస్ట్ నోటిఫికేషన్ విడుదలైంది. ఆరవ తరగతినుంచి 10 వ తరగతి వరకు అడ్మిషన్లకు పరీక్ష నిర్వహించనున్నారు. జనవరి28 నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తుల స్వీకరణ మొదలైంది. ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ఏప్రిల్ 19న మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు.
మోడల్ స్కూళ్లలో ప్రవేశ పరీక్ష రాయాలనుకునే విద్యార్థులు ఓబీసీలు రూ.200లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగ విద్యార్థులు రూ.125 లు పరీక్ష ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చు. ఏప్రిల్ 19న ప్రవేశ పరీక్ష రెండు దఫాలుగా నిర్వహిస్తారు. ఉదయం 10గంటల ఉంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆరవ తరగతి విద్యార్థులకు, 7తరగతినుంచి 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2గంటలనుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రవేశపరీక్ష నిర్వహించనున్నారు.

# నాంపల్లి ఫర్నీచర్ షాప్ అగ్నిప్రమాదం

**- కంటతడి పెట్టిస్తున్న మృతుడి ఫోన్ కాల్ ఆడియో**
**- రక్షించాలంటూ వేడుకున్న ఇంతియాజ్**

నాంపల్లి ఫర్నీచర్ షాపులో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ నెల 24న షాపులోని సెల్లార్‌లో చెలరేగిన మంటల్లో చిక్కుకుని ఐదుగురు మరణించారు. ఈ హృదయ విదారక ఘటనకు సంబంధించి ఒక బాధితుడి కాల్ రికార్డింగ్
ఆడియో లీకైంది. మృతుల్లో ఒకరైన ఇంతియాజ్ అనే యువకుడు.. అగ్ని ప్రమాదం సంభవించిన తర్వాత తన స్నేహితుడికి ఫోన్ చేసి, రక్షించమని వేడుకున్నాడు. తాను మంటల్లో లోపల చిక్కుకున్నట్లు, బయటకు రావడానికి ఏమీ కనిపించడం లేదని స్నేహితుడికి చెప్పాడు. అందులోంచి బయటకు రావడానికి అన్ని దారులు మూసుకుపోయాయని ఫోన్లో చెప్పాడు. తనతోపాటు పిల్లలు కూడా ఉన్నట్లు తెలిపాడు. ప్రస్తుతం ఇంతియాజ్‌కు సంబంధించిన ఈ ఆడియో వైరల్ అవుతోంది. ప్రాణాలు కోల్పోవడానికి కొద్ది సేపటి ముందు కాల్‌లో అతడి ఆవేదన అందరినీ కలిచివేస్తోంది. చివరి క్షణాల్లో బాధితుల వేదన కూడా రికార్డయ్యింది. ఘటనకు సంబంధించి.. సెల్లార్‌లోని ఫర్నీచర్ షాపులో మంటలు చెలరేగి, భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో లోపల ఉన్న ఐదుగురు అందులో చిక్కుకుపోయారు. చుట్టూ పొగ, మంటల ధాటికి బయటికి రాలేకపోయారు. బయటికొచ్చే ఏ మార్గం లేకపోవడంతో అందులోనే ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అందరూ బయటికొచ్చేశారు. లోపల గార్డు యాదయ్య కుమారులు ప్రణీత్, అఖిల్ ఉండిపోయారు. వారిని కాపాడేందుకు ఉస్మాన్ ఖాన్, ఆయన భార్య బేబి, ఇంతియాజ్ వెళ్లారు. చివరకు ఈ ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.

# విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాలు

విద్యుత్ శాఖలో చనిపోయిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద 27 మంది అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగాలు మంజూరు చేశారు. ట్రాన్స్‌కో, జెన్‌కో సహా విద్యుత్ శాఖలోని పలు సంస్థల్లో పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు ఈ నియామకాలు జరిగాయి. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నియామక పత్రాలను అందజేశారు. మంత్రి మాట్లాడుతూ.. ట్రాన్స్‌కో, జెన్‌కోలో ఎప్పటికప్పుడు కారుణ్య నియామకాలు చేపడుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో అర్హత మేరకు ఇంజినీరింగ్ ఉద్యోగాలు ఒక్కరికీ ఇవ్వలేదని విమర్శించారు. ఉన్నత విద్యార్హత ఉన్నవారికి కూడా ఆఫీసు సబార్డినేట్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు మాత్రమే ఇచ్చారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అభ్యర్థి అర్హతకు తగిన ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. అర్హులైనవారికి జూనియర్ ఇంజినీర్ ఉద్యోగాలు కూడా కల్పిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు చనిపోయిన ఉద్యోగుల కుటుంబాల్లోని పిల్లలకు 600 మందికి పైగా ఉద్యోగాలు ఇచ్చామని.. కారుణ్య నియామకాల్లో జాప్యం లేకుండా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. సీఎస్ కె. విజయానంద్ మాట్లాడుతూ.. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తూ ఉద్యోగులు ఎవరైనా చనిపోతే కారుణ్య నియామకాలు చేపడుతున్నామని అన్నారు. సీఎం ఆదేశాల మేరకు అభ్యర్థుల అర్హతకు తగిన ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. ఏడాది లోపు దరఖాస్తు చేసుకోలేకపోయినవారికి కూడా సడలింపులు ఇచ్చి ఉద్యోగాలు కల్పించామని అన్నారు. ఉద్యోగుల భద్రత, యోగక్షేమాలు కల్పించడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రమాదాలబారిన పడిన ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఉద్యోగంలో చేరిన అభ్యర్థులంతా తమ స్కిల్ పెంచుకుంటూ వృత్తిపరమైన అభివృద్ధి సాధించాలని సీఎస్ విజయానంద్ ఆకాంక్షించారు.

# మేడారం జాతరను సందర్శించుకున్న తలసాని

మేడారంలో సమ్మక్క, సారక్క జాతర వైభవంగా కొనసాగుతుంది. జాతర అమ్మవార్లను దర్శించుకునేందుకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం మేడారం జాతరను సందర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి సమ్మక్క, సారక్కను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. బంగారం సమర్పించి అమ్మవార్లను వేడుకున్నారు. జాతరలో మంత్రి సీతక్క ఎమ్మెల్యేను ఆపార్యంగా పలకరించారు. సీతక్క వారికి అమమవారి దర్శనం చేయించారు.

# తెలంగాణలో ముగిసిన మున్సిపల్ నామినేషన్ల ఘట్టం

మొదటి పేజీ తరువాయి

వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదులకు అవకాశం కల్పించినట్టు ఎస్ఈసీ తెలిపింది. చివరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. సాయంత్రం 5 గంటలకు నామినేషన్ గడువు ముగియగా.. అప్పటి వరకు క్యూలైన్‌లో ఉన్న వారిని నామినేషన్ వేసేందుకు అనుమతించారు. శనివారం అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన జరగనుంది. ఫిబ్రవరి 3 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది.అదే రోజు ÷నైల్ అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తుంది ఈసీ. మొత్తం 2,996 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తుండగా.. 8203 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఓట్ల కౌంటింగ్ కోసం 136 కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 3 వరకు విత్ డ్రాలు నిర్వహించి అదే రోజు అభ్యర్థులకు గుర్తులను కేటాయిస్తారు. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో 48 గంటల ముందే ప్రచారం ముగుస్తుంది. అంటే వచ్చే ఫిబ్రవరి 9వ తేదీన ప్రచారం బంద్ అవుతుంది. ఈ లెక్కన అభ్యర్థులు కేవలం ఆరు రోజులు మాత్రమే ప్రచారం చేయాల్సి ఉంటుంది.
చివరిరోజు గజ్వేల్‌లో బిజెపి అభ్యర్థి నామినేషన్‌లో మెదక్ ఎంపి రఘునందన్ రావు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.


# కేసీఆర్‌కు మరో నోటీసు ఇవ్వాలని సిట్ నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

విచారణకు రావాలని గురువారమే సిట్ నోటీసు ఇవ్వగా.. కేసీఆర్ వెంటనే స్పందించారు. మున్సిపల్ ఎన్నికల్లో తలమునకలై ఉన్నందున మరో తేదీ ఇవ్వాలని కోరారు. అందుకు సిట్ సుముఖత వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఇవాళ రెండో విడత నోటీసు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసింది. తనను ఎర్రవల్లిలోనే విచారించాలన్న కేసీఆర్ విజ్ఞప్తిని సిట్ తిరస్కరించింది. కేసీఆర్ విజ్ఞప్తిపై సిట్ అధికారులు న్యాయసలహా తీసుకున్నారు. నందినగర్‌లోని ఆయన నివాసంలోనే విచారించాలని సిట్ అధికారులు నిర్ణయించినట్టు సమాచారం.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శనివారం జనవరి 31, 2026

# జగిత్యాల జిల్లాలో 483 నామినేషన్లు దాఖలు



PROFORMA - I
Report on filing of Nominations for Ward Members
(To be generated through Te-poll and sent every day from the date fixed for receipt of Nominations till the last date for receipt of nominations)
(i.e., from 28.01.2026 to 30.01.2026)

| Sl. No. | Name of the District | Name of the ULB | Total No. of Wards | No. of Nominations filed Today 28.01.2026: No. of Candidates | No. of Nominations filed on | No. of Nominations filed Today 29.01.2026: No. of Candidates | No. of Nominations filed on | Total (Cumulative 28.01.26 and 29.01.26): No. of Candidates | No. of Nominations filed on | AAP | BSP | BJP | CPI(M) | INC | AIMIM | BRS | TDP | YSRCP | Recognised Parties in other States & other Registered Political Parties with TGSEC | Independents | Cumulative Nominations filed (As on date) | Whether signed copy submitted Yes/No |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22=10 | 23 |
| 1 | Jagtiyal | Dharmapuri | 15 | 9 | 10 | 38 | 40 | 47 | 50 | 0 | 0 | 10 | 0 | 19 | 0 | 15 | 0 | 0 | 0 | 6 | 50 | Yes |
| 2 | Jagtiyal | Jagtiyal | 50 | 21 | 21 | 165 | 169 | 186 | 190 | 0 | 0 | 45 | 1 | 96 | 6 | 32 | 0 | 0 | 1 | 9 | 190 | Yes |
| 3 | Jagtiyal | Korutla | 33 | 7 | 7 | 74 | 84 | 81 | 91 | 0 | 0 | 23 | 0 | 37 | 2 | 18 | 0 | 0 | 1 | 10 | 91 | Yes |
| 4 | Jagtiyal | Metpalli | 26 | 15 | 17 | 83 | 92 | 98 | 109 | 3 | 0 | 28 | 0 | 42 | 4 | 23 | 0 | 0 | 1 | 8 | 109 | Yes |
| 5 | Jagtiyal | Raikal | 12 | 9 | 9 | 33 | 34 | 42 | 43 | 0 | 0 | 11 | 0 | 19 | 0 | 10 | 0 | 0 | 2 | 1 | 43 | Yes |
| Total | | | 136 | 61 | 64 | 393 | 419 | 454 | 483 | 3 | 0 | 117 | 1 | 213 | 12 | 98 | 0 | 0 | 5 | 34 | 483 | |

**మారంపల్లి సత్యం, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
జగిత్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలకు జరగనున్న ఎన్నికలకు సంబంధించి, జనవరి 29వ తేదీ వరకు మొత్తం 483 నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. ధర్మపురిలో 50, జగిత్యాలలో 190, కోరుట్లలో 91, మెట్‌పల్లిలో 109, రాయకల్‌లో 43 నామినేషన్లు వచ్చాయి. నామినేషన్ల ప్రక్రియ రెండవ రోజు కూడా ప్రశాంతంగా ముగిసింది.

# రైతు పొలం మోటార్ దొంగతనం పోలీసుల విచారణ



**గాజంగి మహేశ్వర్, కరపత్రం మెట్టుపల్లి**
జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రైతు నవీన్ కు చెందిన విద్యుత్ మోటార్ ను గురువారం దొంగలు ఎత్తుకెళ్లారు. ఉదయం పొలానికి నీరు పెట్టడానికి వెళ్లిన రైతు మోటార్ కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎ ఎస్ ఐ ఆంజనేయులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# కోరుట్ల వాసవీ వనిత క్లబ్ లో గాంధీ వర్ధంతి, సేవా కార్యక్రమాలు




**కరపత్రం కోరుట్ల ప్రతినిధి**
కోరుట్ల వాసవీ వనిత క్లబ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక వైశ్య భావనంలో వాసవి మాతను దర్శించి, గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. విజయ్ కుమార్ హాస్పిటల్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి కూడా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు స్నాక్స్, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు ఎలుగురి భాగ్యలక్ష్మి, కార్యదర్శి చిటిమెల్లి గౌతమి, కోశాధికారి వెలుగూరి మాధవి, ఉపాధ్యక్షురాలు ముక్క మౌనికతో పాటు పలువురు వాసవి వనితలు పాల్గొన్నారు. బుసా మాధురి ఈ కార్యక్రమానికి స్పాన్సర్ చేశారు.

# బాధితులకు ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



**గాజంగి మహేశ్వర్, కరపత్రం మెట్టుపల్లి**
జగిత్యాల జిల్లా మెట్పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన కొత్తూరి చంద్రకళ అనే మహిళకు మంజూరైన రూ. 1,50,000/- ల విలువైన ఎల్వోసీని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహా శివరాత్రి జాతర పోస్టర్ ను ఆవిష్కరించిన ఇంచార్జి కలెక్టర్

» కలెక్టర్ కు ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ ఈఓ, అర్చకులు

**కరపత్రం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో ఈ నెల 14 నుండి 16 వరకు నిర్వహించనున్న మహా శివరాత్రి జాతర పోస్టర్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అదరపు కలెక్టర్ గడ్డం నగేష్, రాజన్న ఆలయ ఈవో ఎల్. రమాదేవి, అధికారులు అర్చకులతో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఆలయ ఈఓ, అర్చకులు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14 నుండి 16 వ తేదీ వరకు వేములవాడలో మహా శివరాత్రి జాతర ఉత్సవాలు నిర్వహించనున్నామని వెల్లడించారు. 15 న మహా శివరాత్రి జాతర జరుగుతుందని తెలిపారు. జాతర సందర్భంగా భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లపై అధికారులను ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రణాళిక ప్రకారం అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజన్న ఆలయ ఈఈ రాజేష్, డీఈలు మధు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఆలయ ఏఈఓ లు బ్రహ్మన్న గారి శ్రీనివాస్, జి శ్రావణ్, జి అశోక్, అర్చకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్లంపేట్ మున్సిపాలిటీ నామినేషన్లు పూర్తి

# ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
నూతనంగా ఏర్పడిన ఎల్లంపేట్ మునిసిపాలిటీకి తొలిసారి ఎన్నికలు జరుగుతున్నాయి. ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న డబిల్ పూర్ భారత్ బైబిల్ కాలేజ్ ప్రాంగణంలో నామినేషన్ల స్వీకరణ జరిగింది. నామినేషన్లు మరియు ఎన్నికల కౌంటింగ్ తో పాటు సిబ్బంది కొరకు మొత్తం ఏర్పాట్లన్నీ ఈ ప్రాంగణంలోని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నామినేషన్ ల ప్రక్రియ పరిశీలించడానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ మిక్కిలినేని మను చౌదరి గారు నిన్న పరిశీలించారు. మొత్తం ఎన్నికల ప్రక్రియ మరియు సిబ్బంది వసతి తదితర ఏర్పాట్లు డబిల్ పూర్ లోని భారత్ బైబిల్ కాలేజీలో ఏర్పాటు చేశారు.
ఈ కాలేజ్ కాంపౌండ్ గేట్ లోనికి నామినేషన్లు వేసే అభ్యర్థులు మరియు వారి సమర్థకులను మాత్రమే అనుమతించారు. అభ్యర్థుల మినహా ఇంకెవరిని కాలేజ్ కాంపౌండ్ లోనికి పోలీసులు అనుమతించలేదు. మేడ్చల్ పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీ సత్యనారాయణ గారు మరియు వారి సిబ్బంది కట్టుదిట్టమైన రక్షణ ఏర్పాట్లను కల్పించారు.



జిల్లా కలెక్టర్ శ్రీ మను చౌదరి గారు సంబంధిత అధికారులను మరియు పోలీసు అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.
నామినేషన్ల సమయంలో మరియు పోలింగ్ కౌంటింగ్ సమయాల్లో మునిసిపాలిటీలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో తగిన బందోబస్తు ఏర్పాటు చేయవలసిందిగా పోలీసులను ఆదేశించారు.
నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో, కౌంటింగ్ సమయంలో ఏ లోటు పాటు లేకుండా సిబ్బందికి వసతితో పాటు భోజన ఏర్పాట్లను కల్పించవలసిందిగా సంబంధిత ఎన్నికల అధికారులను ఆదేశించారు.
ఇక నామినేషన్ల ప్రక్రియలో మూడవరోజు మరియు చివరి రోజు అయిన శుక్రవారం నాడు అభ్యర్థుల తాకిడి ఒక జాతరను తలపించింది. నామినేషన్లు వేసే అభ్యర్థులను ఒకరి తర్వాత ఒకరిని లైన్ లో పంపించారు. ఎలాంటి గందరగోళం లేకుండా పోలీసులు మరియు ఎన్నికల అధికారులు క్రమబద్ధంగా నామినేషన్ల ప్రక్రియను ముగించారు.
ఈరోజు అన్ని పార్టీల అభ్యర్థుల బీఫామ్ లు సమర్పించవలసి ఉన్నది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం దరఖాస్తుల పరిశీలన స్క్రూటిని తరువాత పోటీలో ఉన్న అభ్యర్థుల లిస్టు ప్రకటించబడుతుంది. మొత్తం ఎన్నికల ప్రచారంలో ఎక్కడ కూడా ఎలాంటి గొడవలు జరగకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులకు కలెక్టర్ సూచనలు జారీ చేశారు. ఫిబ్రవరి 11వ తేదీన జరిగే పోలింగ్ తరువాత ఈ కాలేజీ గ్రౌండ్ లో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించబడుతుంది. ఎన్నికల కౌంటింగ్ రోజు కూడా పకడ్బందీ ఏర్పాటుతో ప్రశాంతంగా ఎన్నికల సందర్భంగా ముగిసేటట్టుగా కలెక్టర్ గారు అధికారులకు తగిన సూచనలు చేశారు.

# ఎల్లంపేట్ మున్సిపల్ ఎన్నికలకు అన్నీ ఏర్పాట్లు పూర్తి

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి,సిఐ సత్యనారాయణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మేడ్చల్ జిల్లా ఎల్లంపేట్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు అన్ని ఏర్పా ట్లు పూర్తి చేశారు. బుధవారం స్థానిక భారత్ బైబిల్ కాలేజీలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి, సీఐ సత్యనారాయణతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా నామినేషన్ల దాఖలుకు చేసిన భద్రతా ఏర్పాట్లను, ఇతర సౌకర్యాలను వారు నిశితంగా పర్యవేక్షించారు. అనంతరం ఏసీపీ శంకర్ రెడ్డి మాట్లాడుతూ..
ఎన్నికల నేప థ్యంలో ఎటువంటి అవాంఛనీయ




ఘటనలు జరగకుండా నామినేషన్ల కేంద్రం వద్ద మూడుఅంచెల పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు మరియు అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను తప్పనిసరి గా పాటించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. ఎన్నికల ప్రచారం నిర్వహించాలను కునే వారు ముందస్తుగా అనుమతి తీసుకోవా లని ఏసీపీ సూచించారు.
ఎన్నికల నోటిఫికేషన్ నిబంధనలను అతిక్రమించినా లేదా నిబంధన లకు విరుద్ధంగా వ్యవహరించినా చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య పారదర్శకంగా ఎన్నికలు నిర్వ హించేందుకు పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఎన్నికల అధికారులు పాల్గొ న్నారు.

# జామే మస్జిద్‌లో ఘన సన్మానం..

– డీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మహబూబ్ అలీ ఎన్నికపై అభినందనల వెల్లువ

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట, జనవరి 30 :**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గల జామే మస్జిద్‌లో డీజేఎఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ప్రముఖ జర్నలిస్ట్ మహబూబ్ అలీకి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జామే మస్జిద్ ఽ ఈద్గా కమిటీ సెక్రటరీ ఖాజా అన్వర్ మొయినుద్దీన్ మాట్లాడుతూ, మృదుస్వభావి, స్నేహశీలి అయిన మహబూబ్ అలీ మీడియా రంగంలో ఒక సాధారణ జర్నలిస్టుగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి, నిరంతరం జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం పోరాడుతూ డీజేఎఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం ఎంతో గర్వకారణమని అన్నారు. ఇది



కేవలం ఆయన వ్యక్తిగత విజయం మాత్రమే కాకుండా, జమ్మికుంట ప్రాంతానికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు.
అలాగే జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో, వృత్తి పరమైన ఇబ్బందుల పరిష్కారంలో మహబూబ్ అలీ మరింత క్రియాశీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. మీడియా రంగంలో నైతిక విలువలను కాపాడుతూ, సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన ముందుకు సాగాలని అభిలషించారు.
సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మజీద్ ఇమామ్ మాట్లాడుతూ, జర్నలిజం అనేది ప్రజల గొంతుకగా పనిచేయాల్సిన పవిత్ర వృత్తి అని, ఆ వృత్తిలో మహబూబ్ అలీ లాంటి వ్యక్తులు ముందుండటం సమాజానికి శుభపరిణామమని అన్నారు. రానున్న రోజుల్లో ఆయన మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని దీవించారు.
ఈ కార్యక్రమంలో ఖాదర్ ఖాన్, సయ్యద్ అక్బర్ అలీ, గౌస్ పాషా, అంజద్, గౌస్ ఖాన్, అబ్దుల్ హబీబ్, అహమద్ హుస్సేన్, ఎస్.కె. మహబూబ్ అలీ, ఇస్మాయిల్, ఎండి సాదిక్, ఎండి యాకుబ్, ఎండి తాజ్ తదితర ప్రముఖులు పాల్గొని మహబూబ్ అలీని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.
కార్యక్రమం ముగింపు సందర్భంగా మహబూబ్ అలీ మాట్లాడుతూ, తనపై చూపిన ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని, సమాజానికి న్యాయం చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.

# రోడ్డు భద్రత నియమములు అందరూ పాటించాలని,రోడ్డు ప్రమాదల నివారణే లక్ష్యంగా రోడ్డు భద్రత మాసోత్సవాలు

– హుజురాబాద్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ జనవరి 30**
జనవరి 1 నుండి 31, 2026 వరకు రోడ్డు భద్రత మాసోత్సవాలు ఘనంగా ముగిశాయి. రవాణా శాఖ, ఆధ్వర్యంలో జరిగిన ఈ నెల రోజుల ప్రచారంలో 'సడక్ సురక్ష – జీవన్ రక్ష' ఇతివృత్తంతో బైక్ ర్యాలీలు, అవగాహన సదస్సులు, ట్రాఫిక్ నిబంధనల అమలుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, హెల్మెట్/సీట్ బెల్ట్ ధరించాలని ప్రజలకు



విజ్ఞప్తి చేశారు. ముఖ్య ఉద్దేశం రోడ్డు ప్రమాదాల నివారణ మరియు సురక్షితమైన ప్రయాణం ఈ ఏడాది "సడక్ సురక్ష – జీవన్ రక్ష" (రోడ్డు భద్రత – ప్రాణ రక్షణ) అనే నినాదంతో ఈ అవగాహన కార్యక్రమాలు జరిగాయి. లక్ష్యం రోడ్డు ప్రమాదాలను 50 శాతం తగ్గించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ 31 రోజుల ప్రణాళికను అమలు చేసింది. నిర్వహించిన కార్యక్రమాలు హెల్మెట్లు, సీట్ బెల్టుల వినియోగంపై వాహనదారులకు అవగాహన కల్పించారు. థీమ్ సడక్ సురక్ష – జీవన్ రక్ష కార్యక్రమాలు వాహనదారులకు కౌన్సెలింగ్, బైక్ ర్యాలీలు, ఉల్లంఘనులపై జరిమానాలు, పాఠశాల విద్యార్థులకు అవగాహన ఈ నెల రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమాల వల్ల రోడ్డు భద్రతపై ప్రజలలో అవగాహన పెరిగినట్లు అధికారులు పేర్కొన్నారు.
కాలేజీ విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు. రక్తదాన శిబిరాలు, ఉచిత కంటి పరీక్షలు మరియు డ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు.
ఈ మాసోత్సవాల ద్వారా రోడ్డు భద్రత అనేది కేవలం ఒక నెలకే పరిమితం కాకుండా, ప్రతిరోజూ పాటించాల్సిన బాధ్యత అని హుజురాబాద్ వెహికల్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు...

# నేడు నామినేషన్ పత్రాల పరిశీలన

– అభ్యర్థులు సకాలంలో హాజరవ్వాలి
– వేములవాడ మున్సిపల్ కమిషనర్ కె. సంపత్ కుమార్




**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ పత్రాలను శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుండి పరిశీలన (స్క్రూటినీ) చేయడం జరుగుతుందని, నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు లేదా బలపరిచిన అభ్యర్థులు సకాలంలో హాజరుకావాలని మున్సిపల్ కమిషనర్ కె. సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
శనివారం జనవరి 31, 2026

## చెబర్తి లో మహాత్మా గాంధీకి ఘన నివాళి



**గజ్వేల్ జనవరి 30, కరపత్రం ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చెబర్తి లో శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ర్యాకం యాదగిరి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బబ్బూరు రాందాస్ గౌడ్,సారధి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్త ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ అహింస మార్గం ద్వారా భారత దేశానికి స్వతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,గ్రామాలు దేశానికి పట్టు కొమ్మలు అన్న మహాత్మా గాంధీ చూపిన బాటలో నడవాలని గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శ్రీకాంత్, వార్డ్ సభ్యులు, గ్రామ పాలక వర్గం,మాజీ ఉప సర్పంచ్ స్వామి,సీనియర్ నాయకులు నయీం షరీఫ్,సంజీవ్, జాలని యాదగిరి, చిన్ని కృష్ణ,గుడాల నరేశ్,కొత్త శ్రీనివాస్, కొంతం యాదగిరి,కరుణాకర్, బాలాజీ న్యూరో గజ్వేల్ హాస్పిటల్ యాజమాన్యం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## జగదాంబ అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి : బిఆర్ఎస్ ఎల్పీ విప్ కె.పి. వివేకానంద్

» సూరారం డివిజన్ శివాలయ నగర్‌లో 19వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**సూరారం, జనవరి 30 కరపత్రం ప్రతినిధి**
129 సూరారం డివిజన్ పరిధిలోని శివాలయ నగర్‌లో వెలసిన శ్రీశ్రీశ్రీ జగదాంబ (దుర్గాదేవి) దేవాలయంలో నిర్వహించిన 19వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ శాసనసభా పక్ష విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ జగదాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, శ్రీశ్రీశ్రీ జగదాంబ అమ్మవారి కృపా కటాక్షాలు, సంపూర్ణ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండి, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌహార్దాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థాన మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, దొడ్ల ఆంజనేయులు, ఫిరోజ్, కోలా శ్రీకాంత్ ముదిరాజ్, మక్సూద్ అలీ పాల్గొన్నారు. అలాగే దేవాలయ కమిటీ అధ్యక్షులు గోపాల్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి శంకర్ పవర్, సభ్యులు వి. లక్ష్మణ్ పవార్, ప్రసాద్ నాయక్, రాజేందర్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై బ్రహ్మోత్సవాలను విజయవంతం చేశారు

## 6 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కేతోజి కరుణ

» ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తానని హామీ
» కేతోజి వినోద్ కుమార్



**గజ్వేల్ జనవరి 30,కరపత్రం ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 6 వ వార్డు స్వాతంత్ర అభ్యర్థి కేతోజి కరుణ శుక్రవారం గజ్వేల్ ఐ ఓ సి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా వారు కేతోజి వినోద్ కుమార్ మాట్లాడుతూ కౌన్సిలర్ అభ్యర్థి గా మ అమ్మ కేతోజి కరుణ మీ ముందుకు వస్తున్నారని వార్డ్ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని చెప్పారు అలాగే శివాలయం వీధిలో రోడ్డు సరిగ్గా లేకపోవడం గత 10 సంవత్సరాల నుండి ఎ ప్రభుత్వం పట్టించుకునే నాథుడే లేడు కాబట్టి నేను ఇవి చేయడానికి ముందుకు వస్తున్ననీ మీరు ఆదరించి నన్ను 6,వ వార్డు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు, ఈ కార్యక్రమంలో హనుమంతు, వెంకటేషం, నరేష్, ప్రభుదాస్, సంతోష్, వనపతి, భాస్కర్, విష్ణు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సమ్మక్క సారక్క వన దేవతల జాతర



**బెజ్జంకి, జనవరి 30:కరపత్రం ప్రతినిధి** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని దేవక్కపల్లి,తోటపల్లి, వడ్లూరు ,గ్రామలలో గల సమ్మక్క- సారలమ్మ జాతర వైభవంగా కొనసాగాయి. శుక్రవారం వన దేవతలను దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. వడ్లూరు లో అమ్మవార్లను మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ దర్శించుకున్నారు. వనదేవతలకు భక్తులు నిలువెత్తు బంగారం సమర్పించి, అమ్మవార్లకు భక్తులు చీర, సారె సమర్పించి, ఒడిబియ్యం పోశారు.అమ్మవారికి ఎదురు కోడ్లను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాతర కమిటీ సభ్యులు అన్ని ఏర్పాటు చేశారు. ఈ జాతరలో ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజ ప్రతినిధులు అధికారులు, ప్రజాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గా గోశిక వినయ్ కుమార్ నామినేషన్ దాఖలు




**గట్టుప్పల.జనవరి30.కరపత్రం ప్రతినిధి** చౌటుప్పల్ మున్సిపాలిటీ 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ఆశీస్సులతో యువనాయకులు విద్యావంతుడు గోశిక వినయ్ నామినేషన్ దాఖలు చేశారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గ సహకారం తో 11 వార్డ్ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని. వార్డులో ప్రధాన సమస్యలు గెలిచిన ఆరు నెలల లోపు పూర్తిగా పరిష్కరిస్తానని . తెలిపారు

# 18వార్డులలో గెలిచి ఘనపూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి.....

- బేదాభిప్రాయాలు పక్కన పెట్టి ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేయాలి......
- అందరికీ అవకాశాలు రావు, ప్రజధారణ ఉండి గెలిచే అవకాశం ఉన్న వారికే పార్టీ టికెట్ వస్తుంది.
- అవకాశం రాని వాళ్లు నిరుత్సాహపడవద్దు, కష్టపడే కార్యకర్తలను పార్టీ కాపాడుకుంటుంది.
- ఎలాగైనా ఘనపూర్ మున్సిపాలిటీలో గెలవడానికి ప్రతిపక్ష నాయకులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.




ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి.
మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అందరం కలిసి కట్టుగా పని చేసి స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురావేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు.
**కరపత్రం ప్రతినిధి :జనగాం జిల్లా**

స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనపూర్ మున్సిపాలిటీ నాయకులు, ఆశవహులు,ఇంచార్జ్ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలను ప్రతీ ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ గెలుపు కోసం పని చేయాలని తెలిపారు. మనందరం కలిసి కట్టుగా పని చేసి 18కి 18వార్డులలో గెలిచి ప్రతిపక్షాలకు కాంగ్రెస్ పార్టీ బలం ఏంటో చూపించాలని అన్నారు.అందరం కలిసి కట్టుగా ఉంటేనే మన దరికీ ఎవరూ రాలేరని సూచించారు.చిన్న చిన్న బేదాభిప్రాయాలకు పోయి పార్టీకి నష్టం కలిగించకూడదని పేర్కొన్నారు. అందరికీ అవకాశాలు ఒకేసారి రావని, ప్రజధారణ ఉండి గెలిచే అవకాశం ఉన్న వారికే పార్టీ అవకాశం ఇస్తుందని వివరించారు.అది కూడా పక్క సర్వే ఫలితాల ద్వారా పిసిసి నిర్ణయిస్తుందని తెలిపారు. ఎక్కడ ఏ చిన్న సమన్వయ లోపం జరిగినా పార్టీకే నష్టం జరుగుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీతోనే స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఇప్పటికే 50కొట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మరో 50 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చే బాధ్యత నాది, ఎమ్మెల్యే గారిదని హామీ ఇచ్చారు.ఈ ఎన్నికలలో 18కి 18వార్డులలో గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ శక్తి వంచన లేకుండా పని చేయాలని, మీకు తోడుగా నేను,ఎమ్మెల్యే ఉంటామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ముఖ్య నాయకులు,అభ్యర్థులు, వివిధ మండల నుండి వచ్చిన వార్డు ఇంచార్జ్ లు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొంపల్లి పరిధిలో విద్యుత్ సరఫరాలో తాత్కాలిక అంతరాయం

» నిర్వహణ పనుల కారణంగా 31.01.2026న పలు ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేత



**కొంపల్లి, జనవరి 31 కరపత్రం ప్రతినిధి**
కొంపల్లి విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో నిర్వహణ పనుల నిమిత్తం 31.01.2026 శనివారం తాత్కాలికంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు ఉదయం 10:00 గంటల నుంచి 10:30 నిమిషాల వరకు:
11 కెవి గార్డెన్ సొసైటీ ఫీడర్ పరిధిలో: జయభేరి కాలనీ, గార్డెన్ సొసైటీ నివాస భవనాలు, హై విజన్ నివాస భవనం, ఉమా మహేశ్వర కాలనీ, అదేవిధంగా 11 కెవి జయభేరి ఫీడర్ ప్రాంతంలో: జయభేరి బ్యాంకు కాలనీ, జయభేరి శివాలయ రహదారి, శ్రీనివాస్ కాలనీ, అలాగే 11 కెవి వీజీ హోమ్స్ ఫీడర్ పరిధిలో: వీజీ హోమ్స్ నివాస భవనాలు, మధ్యాహ్నం 12:00 నుంచి 12:30 నిమిషాల వరకు: అదేవిధంగా 11 కెవి వీజీ హోమ్స్ ఫీడర్ ప్రాంతంలో: వీజీ హోమ్స్ నివాస భవనాల్లో విద్యుత్ నిలిపివేత,
ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు: అదేవిధంగా 11 కెవి వెన్నాయి ఫీడర్ ప్రాంతంలో: వెన్నాయి ప్రాంతం, న్యూమార్క్ నివాస భవనాలు, శ్వేత శుభం నివాస భవనాలు, రాయల్ మెడోస్ ( కొంపల్లి గ్రామ పరిధి) లో విద్యుత్ నిర్వహణ పనులు పూర్తయిన వెంటనే సరఫరా పునరుద్ధరించబడుతుందని, కావున ప్రజలు తాత్కాలిక అసౌకర్యానికి సహనం చూపాలని కొంపల్లి ఆపరేషన్ విభాగం సహాయ ఇంజనీర్ శ్రీనివాసులు తెలిపారు.

# గాంధీజీ అహింసా మార్గం నేటి తరానికి దిశానిర్దేశం - కొలన్ హన్మంత్ రెడ్డి

» జీడిమెట్లలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నేతల ఘన నివాళులు



**జీడిమెట్ల, జనవరి 30 కరపత్రం ప్రతినిధి**
మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల గ్రామ పరిధిలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, సత్యం, త్యాగ భావనలు నేటి తరానికి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సమానత్వం, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. గాంధీజీ కలలుగన్న స్వతంత్ర, సమగ్ర భారతదేశాన్ని నిజం చేయడమే మనందరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్, డా. ఆ.బి.జె. జేమ్స్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, ఎస్. పండరి రావు, సొమన్నగారి శ్రీధర్ రెడ్డి, బి. శివకుమార్, ఎం.డి. లాయక్, ఎం.డి. జాకీర్, సంతోష్ ముదిరాజ్ పాల్గొన్నారు. అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలప్ప, రంగన్న, సిద్ధనోల సంజీవ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, ప్రవీణ్, ఆకుల హరికిరణ్, డి. నాగిరెడ్డి, కరణ్, చందు, రాజు చారి, గఫ్ఫార్, ఖలీమ్, పెంటయ్య ముదిరాజ్, అనిల్, జి. అంజనేయులు, సంతోష్ చారి, పిట్ల ప్రవీణ్ కుమార్, బి.ఆర్. లక్ష్మణ్, ఆనంద్ కుమార్, బి. దశరథ్, సత్యనారాయణ, సంతోష్ కుమార్ లక్ష్మి, నాగలక్ష్మి, రేవతి తదితరులు పాల్గొని గాంధీజీకి నివాళులు అర్పించారు.




# గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

**గట్టుప్పల జనవరి30. కరపత్రం ప్రతినిధి**
గట్టుప్పల మండల కేంద్రం లో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ఎంపిడిఓ వసంత లక్ష్మి తహశీల్దార్ రాములు శుక్రవారం ప్రారంభించారు.కబడ్డీ వాలీబాల్ అథ్లెటిక్స్ యోగా క్రీడల్లో గెలుపొందిన విజేతలకు మెమొంటో మెడల్స్ అందజేశారు.పల్లెల్లో యువత విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కోరారు.సీఎం కప్ క్రీడల ద్వారా, యువతకు విద్యార్థులకు క్రీడా ప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప వేదికను కల్పించిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సునీత, ఎంఈఓ అమృత దేవి, సర్పంచ్ లి నామని జగన్నాథం, సింగం వెంకటేశం,రావుల స్వప్న రమేష్, బిమనపల్లి రామయ్య,పంకేర్ల ప్రభాకర్,ఉప సర్పంచ్ కమ్మం లక్ష్మయ్య,కంచుకట్ల సుదర్శన్, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు




# 15, వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పుల్లమినమ్మ బీరయ్య



**గజ్వేల్ జనవరి 30, కరపత్రం ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 15,వ వార్డు బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సంగుపల్లి నుంచి పోటీ చేస్తున్న పుల్లమినమ్మ బీరయ్య నామినేషన్ కు సంగుపల్లి నుంచి తరలివచ్చిన గ్రామస్తులు. ఐఓసీ సమీపంలో భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని వార్డ్ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని 15, వ వార్డు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారాధ్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి సంక్షేమంలో 50 సంవత్సరాలకు ముందుకు వెళ్లిందన్నారు కెసిఆర్ హయాంలో గజ్వేల్ లోని తూప్రాన్ రోడ్డు నుండి ప్రజ్ఞాపూర్ రోడ్డు వరకు ఇరువైపులా డివైడర్ తోపాటు బటర్ఫ్లై లైట్ల ఏర్పాటు , గజ్వేల్లో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ లాంటి డి ఆఫీసులను ఏర్పాటుచేసిన ఘనత కేసిఆర్ ది అన్నారు కానీ నేడు అబద్దాల పునాదుల మీద రాజ్యమేలుతున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలలో పూర్తిగా విఫలమైందన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జెజాల వెంకటేష్ గౌడ్, పుల్ల బీరయ్య నల్ల మాధవరెడ్డి బిల్దే కిషన్ గౌడ్ బి ఆర్ఎస్ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు